
AKHANDA BHOOMI
అఖండ భూమి
సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు,
నియోజకవర్గం ఇన్చార్జీలు,మండల విలేకరులు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.
మరిన్ని వివరాలకు వెంటనే సంప్రదించండి.

యం. ఈశ్వరయ్య గారు
ఇట్లు
అఖండ భూమి
చీఫ్ ఎడిటర్
కర్నూలు జిల్లా,
ఆంధ్రప్రదేశ్
సెల్: 9441626873,, 8333857773

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య
సంచలన దినపత్రిక




సంపు టి : 02, సంచిక : 237 కర్నూలు : ఛీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : 9441626873, 8333857773, ఆదివారం సెప్టెంబర్ 09-10-2024 పేజీలు : 8, వెల : 2/-
Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, gunturu, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,

## వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటన..

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో మూడు గంటల పాటు పర్యటించారు. భారీ వర్షం పడుతున్నా.. వరద నీటిలో ఆయన పర్యటించారు. భవానీపురం, సితార సెంటర్, చిట్టి నగర్, ఎర్రకట్ట, మ్యాంగో మార్కెట్, సింగ్ నగర్ ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటించారు.




అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో మూడు గంటల పాటు పర్యటించారు. భారీ వర్షం పడుతున్నా.. వరద నీటిలో ఆయన పర్యటించారు. భవానీపురం, సితార సెంటర్, చిట్టి నగర్, ఎర్రకట్ట, మ్యాంగో మార్కెట్, సింగ్ నగర్ ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటించారు. సింగ్ నగర్‌లో ఇంకా వరద నీరు తగ్గకపోవడంతో ప్రొక్లెయినర్ ఎక్కి మారుమూల ముంపు ప్రాంతాలకు సయితం చంద్రబాబు వెళ్లారు. సింగ్ నగర్ నుంచి నందమూరి నగర్, న్యూ ఆర్‌ఆర్ పేట, ఓల్డ్ ఆర్‌ఆర్ పేట, పైపుల రోడ్డుకు వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి కాన్వాయ్‌లో కలెక్టరేట్‌కు

## గణేష్ ఉత్సవాలపై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఖైరతాబాద్ మహాగణపతిని సీఎం రేవంత్?రెడ్డి ఈరోజు(శనివారం) దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ ?రెడ్డి మాట్లాడుతూ... దేశంలోనే అత్యంత గొప్పగా ఖైరతాబాద్ గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ఉత్సవ కమిటీ నిర్వహిస్తోందని తెలిపారు.





హైదరాబాద్: ఖైరతాబాద్ మహాగణపతిని సీఎం రేవంత్?రెడ్డి ఈరోజు(శనివారం) దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ ?రెడ్డి మాట్లాడుతూ... దేశంలోనే అత్యంత

## రానున్న రెండు రోజుల్లో ఏపీలో భారీ వర్షాలు..

విశాఖపట్నం: బంగాళాఖాతంలో ఉన్న అల్పపీడనం కాస్త తీవ్ర అల్పపీడనంగా మారింది. వాయువ్య బంగాళాఖాతం దాని ఆనుకుని ఉన్న మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది ఉత్తర దిశగా కదులుతూ ఈనెల తొమ్మిదవ తేదీకి ఒడిస్సా, పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ తీరాలకు సమీపంలో వాయుగుండంగా మారే అవకాశముంది.




## సహాయకచర్యలపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు




అత్యంత క్లిష్టమైన బుడమేరు బ్రీచ్?లను పూడ్చామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. నాలుగు రోజులుగా మంత్రులు నిమ్మల రామానాయుడు, నారా లోకేష్?లు కలిసి దీన్ని పూర్తి చేశారని పేర్కొన్నారు. దీనివల్ల ఇన్ ఫ్లో పూర్తిగా ఆగిందని చెప్పారు.

## వరద నష్టంపై ఆర్పీ సిసోడియా కీలక ఆదేశాలు

ఎన్టీఆర్ జిల్లాలో ఎక్కువ వర్షపాతం నమోదైందని ఏపీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి ఆర్పీ సిసోడియా తెలిపారు. జిల్లాలో 21 సెంటిమీటర్ల పడాల్సి ఉండగా 34.5 సెం.మీ. వర్షం పడిందని చెప్పారు. ఏడు జిల్లాలో వర్షాలు బాగా కురిశాయని అన్నారు.




తాడేపల్లి : ఎన్టీఆర్ జిల్లాలో ఎక్కువ వర్షపాతం నమోదైందని ఏపీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి ఆర్పీ సిసోడియా తెలిపారు. జిల్లాలో 21 సెంటిమీటర్ల పడాల్సి ఉండగా 34.5 సెం.మీ. వర్షం పడిందని చెప్పారు. ఏడు జిల్లాలో వర్షాలు బాగా కురిశాయని అన్నారు. 11.35 లక్షల క్యూసెక్కుల వరద కృష్ణానదికి వచ్చిందని తెలిపారు.

## ఖమ్మం జిల్లాలో భారీ వర్షం..

### మళ్లీ ఉధృతంగా మున్నేరు ప్రవాహం.. భయాందోళనలో ప్రజలు




ఖమ్మంలో మళ్లీ భారీ వర్షం కురుస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వరద ముప్పు పెరగడంతో వరద బాధితులు మళ్లీ బయాందోళనలకు గురువుతన్నారు. మున్నేరు మళ్లీ ఉధృతంగా ప్రవహిస్తోంది. ఖమ్మం వద్ద మున్నేరు ప్రవాహం పెరుగుతోంది

## వరద బాధితులకు అండగా బీజేపీ.. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కీలక వ్యాఖ్యలు




తెలంగాణలో గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఖమ్మం జిల్లాలో కుండపోతగా వానలు కురుస్తుండటంతో మున్నేరు వారు పొంగి ఉధృతంగా ప్రవహించింది. దీంతో లోతట్టు కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరద బాధితులను ఆదుకోవడానికి బీజేపీ పార్టీ ముందుకు వచ్చిందని బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తెలిపారు.

## పోలీసుల అదుపులో జైలర్ నటుడు.. కారణమిదే..?




సూపర్?స్టార్ రజినీకాంత్ నటించిన జైలర్ సినిమాలో వర్మ పాత్రతో విలన్?గా వినాయకన్ పాపులర్ అయ్యారు. అయితే. ఈయనకు సినిమాల్లో విలన్ వేషాలతో మంచి పేరు వచ్చింది. అయితే నిజ జీవితంలోనూ అతను విలన్ చేష్టలతో రెచ్చిపోతున్నాడు. గత ఏడాది కూడా ఆయనను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

## పీసీసీ పదవిపై.. జగ్గారెడ్డి మరోసారి హాట్ కామెంట్స్

టీపీసీసీ పదవిపై టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఈరోజు (శనివారం) గాంధీభవన్?లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ... బీసీ నేతకు పీసీసీ ఇవ్వాలని మహేష్ కుమార్ గౌడ్?కు ఈ పదవీని ఏఐసీసీ ఇచ్చిందని



హైదరాబాద్: టీపీసీసీ పదవిపై టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఈరోజు (శనివారం) గాంధీభవన్?లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ... బీసీ నేతకు పీసీసీ ఇవ్వాలని మహేష్ కుమార్ గౌడ్?కు ఈ పదవీని ఏఐసీసీ ఇచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా ఏఐసీసీకి ధన్యవాదాలు తెలిపారు. చాలామంది నేతలు పీసీసీ పదవీ కోసం పోటీ పడ్డారని చెప్పారు. బీసీ కోణంలో మహేష్ కుమార్ గౌడ్, మధుయాష్కీ.. ఎస్సీ సామాజిక వర్గం నుంచి సంపత్, లక్ష్మణ్ బరిలో ఉన్నారని తెలిపారు. ఎస్టీ సామాజిక వర్గం నుంచి బలరాం నాయక్, శంకర్ పేర్లను పరిశీలించారని చెప్పారు. కానీ బీసీలకు ఈ పదవీ ఇవ్వాలనే ఉద్దేశంతో మహేష్ కుమార్ గౌడ్?కు పీసీసీ పదవీని ఏఐసీసీ ఇచ్చిందని వివరించారు. తనతో నిన్నటి వరకు వర్కింగ్ ప్రెసిడెంట్?గా మహేష్ కుమార్ గౌడ్ పనిచేశారని గుర్తుచేశారు. ఆయన అందర్నీ కలుపుకొని పోతారని భావిస్తున్నానని తెలిపారు. పార్టీ లైన్?లో మహేష్ కుమార్ గౌడ్ పనిచేశారని అన్నారు. తాను కూడా పీసీసీ కావాలనుకున్నా.. ఎప్పటికైనా అవుతానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పెద్ద పార్టీ అని.. ఈ పార్టీలో ఎవరైనా పీసీసీ కావచ్చని తెలిపారు. ఏఐసీసీ మాత్రం ఈసారి బీసీకి పీసీసీస ఇవ్వాలని భావించి ఇచ్చిందని గుర్తు చేశారు. సీఎం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో బీసీకి పీసీసీ ఇవ్వాలని ఏఐసీసీ నిర్ణయించిందని అన్నారు. బీసీలకు పార్టీలో ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ పదవీ ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో తాను చాలా హ్యాపీగా ఉన్నానని స్పష్టం చేశారు. తనకు కాంగ్రెస్ పార్టీలో చాలా స్వేచ్ఛ ఉందని తెలిపారని అన్నారు. బీజేపీ పార్టీలో స్టేట్ ప్రెసిడెంట్ కావాలన్నా కష్టమేనని చెప్పారు. ఎవరికీ అధ్యక్ష పదవీ వస్తుందో తెలీదని.... ఎప్పుడు అధ్యక్ష పదవీ నుచి తీసివేస్తారో తెలీదని విమర్శలు చేశారు. బీఆర్ఎస్ అయితే ప్రాంతీయ పార్టీ.. అందులో పార్టీ ప్రెసిడెంట్ పోస్ట్ దక్కదని ఆరోపణలు చేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఒక కులానికి పరిమితం కాదని.. అందరినీ కలుపుకుని పోతారని చెప్పారు. బీసీ కమిషన్ నియామకం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటన..

వెళ్లారు.

ఆయా ప్రాంతాల్లో వరద బాధితులతో మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహారం, నీరు సరఫరాపై ఆరా తీసారు. ఆయా ప్రాంతాల వరద బాధితులు సీఎంతో తమ బాధలు, ఇబ్బందులు చెప్పుకున్నారు. ఆహారం, నీరు దొరుకుతున్నా వరద ముంపుతో తాము తీవ్రంగా నష్టపోయామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో ఉన్న వస్తువులు, వాహనాలు వదర నీటికి దెబ్బ తిన్నాయని, తమను ఆదుకోవాలని మహిళలు సీఎం చంద్రబాబును కోరారు. బుడమేరు గండ్ల పూడ్చివేత పూర్తైనందున ఆదివారం లేదా సోమవారం ఉదయానికి వరద సమస్య పరిష్కారం అవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## యుద్ధ ప్రాతిపదికన గండ్ల పూడ్చివేత

కాగా బుడమేరు గండ్లు పూడ్చి వేత పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేశారు. ఆ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు దగ్గరుండి మరీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... బుడమేరు మూడు గండ్లను విజయవంతంగా పూర్తి చేశామని, అనుకున్న సమయానికికంటే ముందుగానే పనులు పూర్తి చేశామన్నారు. నేటితో బుడమేరు వరద నుంచి విజయవాడ ప్రజలకు విముక్తి కలుగుతుందన్నారు. విపత్తుతో వేలాది మంది పడుతున్న కష్టంతో పోల్చితే తమ కష్టం ఎంత అని మంత్రి అన్నారు. బుడమేరు ముంపు బడుగుల జీవితాలనే కాదు.. చిన్న తరహా పరిశ్రమలను ముంచేసింది. ఒక్కసారిగా వచ్చిన వరదతో విజయవాడ రూరల్ ప్రాంతాల్లో ఉన్న అనేక పరిశ్రమలు నీట మునిగాయి. కోట్ల రూపాయలు విలువ చేసే సరుకు, మిషనరీ మొత్తం పనికిరాకుండా పోయింది. ఆ పరిశ్రమల్లో పనిచేస్తున్న వందలాది మంది కార్మికులు నిరాశ్రయులయ్యారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వమే ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే ఉన్న పరిశ్రమలన్నీ మూసివేయడం తప్ప మరో మార్గం లేదని నిర్వాహకులు అంటున్నారు.

బుడమేరు వరద అపారమైన నష్టాల్ని మిగిల్చింది. లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. పరిశ్రమలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అకస్మాత్తుగా వచ్చిన వరదతో నిలవ ఉంచిన సామాగ్రి వరదకు కొట్టుకుపోయింది, ఇలాంటి వదర ఇంతవరకు ఎప్పుడూ చూడలేదని పరిమశ్రల నిర్వాహకులు చెబుతున్నారు. నాలుగు అడుగుల నుంచి ఏడు అడుగుల నీరు అర గంటలో వచ్చిందని.. దీంతో సామగ్రి, యంత్రాలను సేవ్ చేసుకునే అవకాశం లేదని, వరద నీటికి బయటకు రాలేకపోయామని నిర్వాహకులు వాపోయారు. బుడమేరు ప్రక్షాళన లేకపోవడమే దీనంతటికి కారణమని అంటున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.


# సహాయకచర్యలపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు


విజయవాడ: అత్యంత క్లిష్టమైన బుడమేరు బ్రీచ్?లను పూడ్చామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. నాలుగు రోజులుగా మంత్రులు నిమ్మల రామానాయుడు, నారా లోకేష్?లు కలిసి దీన్ని పూర్తి చేశారని పేర్కొన్నారు. దీనివల్ల ఇన్ ఫ్లో పూర్తిగా ఆగిందని చెప్పారు.. ఇది వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పును సరిచేయడానికి హెవీ టాస్క్ అయిందని అన్నారు. జగన్ ప్రభుత్వం ఏ ప్రాజెక్టు?లను మెయింటెయినెన్స్ సరిగా చేయలేదని ఆరోపించారు. అన్నమయ్య, గుండ్లకమ్మ, పులిచింతల కొట్టుకుపోయినా ఒక్క పైసా మెయింటెయినెన్స్?కు ఇవ్వలేదని మండిపడ్డారు. బుడమేరు ఎక్కడికక్కడ ఆక్రమణలకు గురైందని తెలిపారు. గతంలో డ్రైన్ వాటర్ స్ట్రోమ్ కోసం రూ. 500 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు..

ఆ నిధుల్లో గత టీడీపీ ప్రభుత్వంలో రూ. 100 కోట్లు ఖర్చుపెట్టామని.. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ నిధులను ఏమి ఖర్చు పెట్టలేదని .. ఆనిధులను డైవర్ట్ చేసిందని ఆరోపణలు చేశారు. 7 రోజుల పాటు చాలా ప్రాంతాలు నీళ్లలోనే ఉన్నాయన్నారు. ఈ రోజు న్యూ రాజరాజేశ్వరి పేటలో బాధితులను పరామర్శించానని తెలిపారు. ఇప్పటికీ 4 అడుగుల నీళ్లు ఉన్నాయని . ఈ ప్రభుత్వంపై బాధ్యత ఉందని తెలిపారు. బుడమేరు క్లోజ్ చేసేటప్పటికి 1.1 టీఎంసీల నీళ్లు విజయవాడలో ఉన్నాయని అన్నారు. ఈరోజు కురిసిన భారీ వర్షాల వల్ల మళ్లీ నీరు వచ్చిందని సీఎం చంద్రబాబు చెప్పారు. యూరోపియన్ సంస్థ ఇచ్చిన రిపోర్టు ప్రకారం బుడమేరు ప్రాంతంలో రేపు .38 టీఎంసీల నీరు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. విజయవాడకి .09 టీఎంసీల నీరు వస్తాయని నివేదిక ఇచ్చారని గుర్తుచేశారు. ఐఎండీ అధికారులు ఇచ్చిన రిపోర్టు ప్రకారం బుడమేరులో 1.86 టీఎంసీల నీరు వచ్చే అవకాశం ఉందని అన్నారు. విజయవాడ నగరానికి .38 టీఎంసీల నీళ్లు వస్తాయని నివేదికలో తెలిపారని అన్నారు. ఈ సమస్య ఇంకా పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. భారీ వర్షాల వల్ల రూ. 6,880 కోట్లు నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ రోజు కొంతమంది వద్దని చెప్పినా తమ సర్వే ప్రకారం కేంద్రానికి నివేదిక పంపించామని తెలిపారు. 66వేల 654 మంది బాధితులకు ప్రభుత్వం సాయం చేసిందని తెలిపారు. ఫుడ్ సప్లై విషయంలో ఎవరైనా మోసం చేస్తే చొక్కా పట్టుకుని నిలదీయాలని అన్నారు. 12, 197 హౌస్ వాటర్ కనెక్షన్లు తీసుకోవాలని చెప్పారు. ఫైర్ డిపార్ట్?మెంట్ ఇప్పటికీ పనులు కొనసాగిస్తోందని తెలిపారు. శానిటేషన్?లో 78 శాతం శుభ్రం చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. కరెంట్ షాక్ వస్తుండటంతో మిగిలిన పనులకు కొంత విరామం ఇచ్చినట్లు చెప్పారు. ఇంటింటికీ సరుకులు కావాలని 75 శాతం కోరుతున్నారని అన్నారు. భారీ వర్షాలతో 26 మంది చనిపోయారని.. ఇద్దరు మిస్సింగ్ అయ్యారని చెప్పారు. భారీ వర్షాలపై కొన్ని సర్వేల ద్వారా ప్రజాభిప్రాయం తీసుకున్నామని అన్నారు. శానిటేషన్ ఇంకా ఇంప్రూవ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అంటువ్యాధులు రాకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. రూరల్ ఏరియాలో కొంత బెటర్?గా పని చేసినట్లు సీఎం చంద్రబాబు వివరించారు. సహాయక చర్యలపై అర్బన్ కంపెనీని అప్రోచ్ అయ్యామని తెలిపారు. బాధితులకు ఏ ఒక్కరికీ ఇబ్బంది లేకుండా ఉండటానికి చూస్తామని హామీ ఇచ్చారు. వ ర్షాల వల్ల రూ. 2లక్షలు ఇళ్లు దెబ్బ తిన్నాయని.. మొదటి అంతస్తు వరకు దెబ్బతిన్నవి లక్ష 40 వేలు ఉన్నాయని చెప్పారు. వార్డ్ నెంబర్ 45లో కొవెల్ ఫ్లాట్ ఓనర్స్ 2 లక్షలు 50 వేలు ఇచ్చారని అన్నారు. బాధితులు కూడా సాయం చేయడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. కావాలని వరద సాయంపై వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారనే అనుమానాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు ఆరోపణలు చేశారు. మొన్న వచ్చిన బోట్స్ ఐరన్ బోట్లు చాలా బలంగా ఢీ కొట్టిందని చెప్పారు. ఆ బోటు ఓనర్ ఫొటో?లు కూడా ఉన్నాయని స్పష్టం చేశారు. . చరిత్రలో ఏ రాజకీయ పార్టీలు ఇలా విన్యాసాలు చేసే పరిస్థితిలో లేవని తెలిపారు. రేషన్ కార్డు లేని వారికి కూడా రేషన్ ఇస్తాం, ఫింగర్ ప్రింట్, ఐరిష్ తీసుకుంటామని వివరించారు. ఏపీకి రోటీన్ గా వచ్చే నిధులను కేంద్రం నుంచి వరద సాయం కోసం వచ్చినట్టు చెబుతున్నారని అన్నారు. ఓడిపోయిన దగ్గరి నుంచి ఏపీని నాశనం చేయడానికి తమపై జగన్ పేపర్, టీవీలో విషం చిమ్ముతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో పార్టీ ఆఫీస్?పై దాడి చేయాలంటే ఎంత ధైర్యం ఉండాలని అన్నారు. తిరిగి తమ? ఆఫీస్ పైనే కేసుల పెట్టారని సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పోలీసుల అదుపులో జైలర్ నటుడు.. కారణమిదే..?

హైదరాబాద్: సూపర్?స్టార్ రజినీకాంత్ నటించిన జైలర్ సినిమాలో వర్మ పాత్రతో విలన్?గా వినాయకన్ పాపులర్ అయ్యారు. అయితే. ఈయనకు సినిమాల్లో విలన్ వేషాలతో మంచి పేరు వచ్చింది. అయితే నిజ జీవితంలోనూ అతను విలన్ చేష్టలతో రెచ్చిపోతున్నాడు. గత ఏడాది కూడా ఆయనను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి అతని ప్రవర్తనతో మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. ఈరోజు(శనివారం) శంషాబాద్ ఎయిర్?పో?ర్టులో వినాయకన్?ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎయిర్?పోర్టులో సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్?ని కొట్టినట్లు ఆర్జీఐ పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో ఉన్న వినాయకన్ సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్?పై దాడి చేసినట్లు సీఐఎస్ఎఫ్ పోలీసులు ఆర్జీఐ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వినాయకన్?ను ?అదుపులోకి తీసుకొని ఆర్జీఐ పోలీసులకు సీఐఎస్ఎఫ్ పోలీసులు అప్పగించారు. మద్యం మత్తులో ఉండి తమపై దాడి చేశారని సీఐఎస్ఎఫ్ అధికారులు ఫిర్యాదు చేశారు గత ఏడాది అక్టోబర్ 23వ తేదీన కూడా అతని దురుసు ప్రవర్తనతో అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ?కొచ్చిన్?లో సినిమా షూట్ంగ్ ముగించుకుని గోవా కనెక్టింగ్ ఫ్లైట్ కోసం వినాయకన్ వెయిటింగ్ ఛేస్తున్నాడు. హైదరాబాద్ ఎయిర్ పోర్ట్?లో వెయిటింగ్?లో ఉన్న సమయంలో వినాయకన్ దాడి చేసినట్లు సమాచారం. ప్రస్తుతానికి అతను గోవాలో సెటిల్ అయినట్లు తెలుస్తోంది. అతన్ని అదుపులోకి తీసుకొని ఆర్జీఐ పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఇందుకు సంబంధించి మారిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.





# గణేష్ ఉత్సవాలపై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు

గొప్పగా ఖైరతాబాద్ గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ఉత్సవ కమిటీ నిర్వహిస్తోందని తెలిపారు. 70 ఏళ్లుగా నిష్టతో, భక్తి శ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. తమ ప్రభుత్వం గణేష్ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఉత్సవ కమిటీల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టిందని సీఎం రేవంత్ ?రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరంలో భక్తులు లక్షా 40వేల విగ్రహాలను ఏర్పాటు చేసి పూజిస్తున్నారని వివరించారు. గణేష్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించిందని చెప్పారు. అకాల వర్షాలతో పలు జిల్లాల్లో వరద బీభత్సం సృష్టించిందని అన్నారు. అందరి పూజలు, దేవుడి ఆశీస్సులతో వరదల నుంచి భయటపడ్డామని తెలిపారు. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీకి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. దివంగత నేత పి.జనార్ధనరెడ్డి ఉన్నప్పటి నుంచి ఇప్పటివరకు ఖైరతాబాద్?లో ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఆనాడు పీసీసీ అధ్యక్షుడిగా.., ఇప్పుడు ముఖ్యమంత్రిగా స్వామివారి ఆశీస్సులు తీసుకున్నానని గుర్తుచేసుకున్నారు. ప్రతీ ఏడాది ఉత్సవ కమిటీ ఖైరతాబాద్? గణేష్ ఉత్సవాలకు ఎప్పుడు ఆహ్వానించినా వచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి వెల్లడించారు.

# రానున్న రెండు రోజుల్లో ఏపీలో భారీ వర్షాలు..

విశాఖపట్నం: బంగాళాఖాతంలో ఉన్న అల్పపీడనం కాస్త తీవ్ర అల్పపీడనంగా మారింది. వాయువ్య బంగాళాఖాతం దాని ఆనుకుని ఉన్న మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది ఉత్తర దిశగా కదులుతూ ఈనెల తొమ్మిదవ తేదీకి ఒడిస్సా పశ్చిమబెంగాల్ బంగ్లాదేశ్ తీరాలకు సమీపంలో వాయుగుండంగా మారే అవకాశముంది. దీని ప్రభావంతో కోస్తా జిల్లాలో ఓ మోస్తారు వర్షాలు పడతాయని అధికారులు తెలిపారు. శ్రీకాకుళం, పార్వతీపురం, మన్యం, విజయనగరం, అల్లూరి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ కృష్ణ జిల్లాల్లో ఓ మోస్తారు వర్షాలు పడతాయని, ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు విస్తున్న నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని, రానున్న రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్లో పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కురిసిన వానలకు ప్రజా జీవనం అస్తవ్యస్థమైంది. వరదలు ఇప్పుడిప్పుడే తగ్గి అంతా కుదుట పడుతుందని అనుకుంటున్న సమయంలో వాతావరణ శాఖ మరో ప్రకటన చేసింది. బంగాళాఖాతంలో అల్పపీడనంతో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. గత వారం రోజులుగా సింగ్‌నగర్ వాసులను అవస్థలకు గురిచేసిన బుడమేరు వరద కాస్త తగ్గుముఖం పట్టింది. భారీ వర్షాలతో బుడమేరు ఉగ్రరూపం దాల్చడంతో విజయవాడలోని అనేక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. వరదలతో బెజవాడ వాసులు స్తంభించిపోయారు. భారీ వరదలతో వేలాది మంది తమ తమ నివాసాలను వదలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లిపోయారు. కాగా విజయవాడ నగరంలో పలు ప్రాంతాల్లో మళ్లీ భారీ వర్షం పడుతోంది. దీంతో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మళ్లీ వర్షం పడుతుండడంతో బుడమేరు ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. దీంతో ముంపు బాధితులు మరింత ఆందోళన చెందుతున్నారు. విజయవాడ నగరంలో గంటపాటు కురుస్తున్న వర్షానికి బస్టాండ్, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మరోవైపు బుడమేరు పొంగిన నేపథ్యంలో చాలా ఇళ్లు ముంపుకు గురయ్యాయి. ఇప్పుడు మళ్లీ వర్షం పడుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# వరద నష్టంపై ఆర్పీ సిసోడియా కీలక ఆదేశాలు

ప్రకాశం బ్యారేజికి పూర్తి కెపాసిటి వరద వచ్చిందని అన్నారు. బుడమేరుకు ఏడు వేల నుంచి 35 వేల క్యూసెక్కుల వరద వచ్చిందని చెప్పారు. మూడు గండ్లు పడటంతో విజయవాడ భారీ వర్షాలకు దెబ్బతిందని చెప్పారు. సహాయక చర్యలపై 24/7 అప్రమత్తంగా ఉన్నామని అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలతోపాటు కేంద్ర సంస్థలతోనూ సంప్రదిస్తున్నామని తెలిపారు. రిలీఫ్ కేంద్రాలకు 45 వేలమందిని తరలించామని అన్నారు. 32 జేసీబీలు పెట్టామని, డ్రోన్ల ద్వారా ఆహారం అందిస్తున్నామని స్పష్టం చేశారు. 21 మందిని హెలికాప్టర్ ద్వారా రక్షించామని అన్నారు. లక్ష 30వేలకు పైగా ఫుడ్ ప్యాకెట్లను బాధితులకు డ్రోన్ల ద్వారా అందించామని వివరించారు. ఇప్పటి వరకు భారీ వర్షాల కారణంగా ఏపీలో 43 మంది చనిపోయారని అన్నారు. 1.3 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అన్నారు. పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ రోడ్లకు భారీగా గండ్లు పడ్డాయని తెలిపారు. బుడమేరు గండ్లను జలవనరుల శాఖ అధికారులు పూడ్చారని గుర్తుచేశారు. సింగ్ నగర్ ఇంకా వరదలోనే ఉందని అన్నారు. ఒక యాప్ ద్వారా నష్టాలను అంచనాలు వేస్తామని తెలిపారు. తొమ్మిది నుంచి మూడు రోజులు నష్టం అంచనాలు వేస్తామని తెలిపారు. ఆరోజు ఇంటి యజమాని కచ్చితంగా ఆ ఇంట్లోనే ఉండాలని సూచించారు. వరదలతో చాలామంది ఇతర ప్రాంతాలకు వెళ్లారని తెలిపారు. కానీ తొమ్మిది నుంచి మీరు మీ ఇళ్ల దగ్గరే ఉండాలని చెప్పారు. లేకపోతే నష్టం అంచనాలు వేయలేమని అన్నారు. రూ. 6,800 కోట్ల నష్టం వచ్చినట్లు కేంద్రానికి నివేదిక పంపించినట్లు వివరించారు.

# మళ్లీ ఉధృతంగా మున్నేరు ప్రవాహం.. భయాందోళనలో ప్రజలు

ఖమ్మం జిల్లా : ఖమ్మంలో మళ్లీ భారీ వర్షం కురుస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఖమ్మం నగరంలో వరద ముప్పు పెరగడంతో వరద బాధితులు మళ్లీ భయాందోళనలకు గురవుతున్నారు. మున్నేరు మళ్లీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఖమ్మం వద్ద మున్నేరు ప్రవాహం క్రమక్రమంగా పెరుగుతోంది. 10 అడుగులకు మున్నేరు ప్రవాహం చేరుకోవడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ ఉండాల్సిన పరిస్థితులు ఖమ్మం నగరంలో నెలకొన్నాయి. ఎడతెరిపి లేకుండా భారీ వర్షం ఖమ్మం నగరంలో కురుస్తోంది. దీంతో 10 అడుగులకు మున్నేరు ప్రవాహం చేరింది. మున్నేరు పరివాహక ప్రాంతాలైన రామన్నగూడెం, దానవాయిగూడెం, ప్రకాశ్ నగర్, మోతీ నగర్, వేంకటేశ్వర కాలనీ, పద్మావతి నగర్, పెద్దతండా, సాయి గణేష్ నగర్ మున్నేరు వరద ప్రవాహం పెరుగుతోంది. దీంతో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మున్నేరు పరివాహక ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు అధికారులు తరలిస్తున్నారు. అధికారులు సహాయక చర్యలను వేగవంతం చేశారు.

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరా...**

ఖమ్మం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో మున్నేరు వాగు ప్రవాహం మరోసారి పెరుగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ, మార్కెటింగ్, టెక్స్?టైల్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అవసరమైతే సహాయక శిబిరాలు మళ్లీ తెరవాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు.

జిల్లాలో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను వెంటనే అక్కడి నుంచి తరలించాలని మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సహాయ శిబిరాలకు వెళ్లాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సూచనలను పాటించి, తగినంత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులతో సంప్రదించాలని మంత్రి తుమ్మల కోరారు.

అధికారులు వెంటనే అన్నిరకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చేవరకు, ప్రజలకు సహాయక చర్యలు నిరంతరం అందుబాటులో ఉంచేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తుమ్మల తెలిపారు.

**వైరాలో భారీ వర్షం...**

ఖమ్మం జిల్లా: జిల్లాలోని వైరా, కొణిజర్ల, ఏన్కూరు మండలాల్లో భారీ వర్షం కురుస్తోంది. కొణిజర్ల మండలం తీగల బంజర వద్ద పగిడేరు వాగు పొంగుతోంది. దీంతో పాటు అంజనాపురం - జన్నారం గ్రామాల మధ్య నిమ్మవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో పల్లిపాడు నుంచి ఏన్కూర్??కు రాకపోకలు పూర్తిగా బంద్ అవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

**రేపు ఖమ్మంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటన**

ఖమ్మం జిల్లా వరద ప్రభావిత ప్రాంతాల్లో రేపు(ఆదివారం) కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటించనున్నారు. ఖమ్మం పట్టణంలోని 16వ డివిజన్ ధంసాలపురంలో వరద బాధితులను కిషన్ రెడ్డి పరామర్శించనున్నారు. పాలేరు నియోజకవర్గంలోని తిర్మలాయపాలెం, రాకాసి తండాలో బాధితులను వివరాలు అడిగి తెలుసుకుంటారు. వరద బాధితులకు కిషన్ రెడ్డి నిత్యవసర వస్తువులు పంపిణీ చేయనున్నారు.

# వరద బాధితులకు అండగా బీజేపీ..

ఖమ్మం: తెలంగాణలో గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఖమ్మం జిల్లాలో కుండపోతగా వానలు కురుస్తుండటంతో మున్నేరు వారు పొంగి ఉధృతంగా ప్రవహించింది. దీంతో లోతట్టు కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరద బాధితులను ఆదుకోవడానికి బీజేపీ పార్టీ ముందుకు వచ్చిందని బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తెలిపారు. వరద బాధితుల కోసం నిత్యావసర వస్తువుల పంపిణీని ఈరోజు (శనివారం) ప్రారంభించినట్లు వివరించారు. రాష్ట్ర కార్యాలయం నుంచి మూడు ట్రక్కుల్లో నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం తమ పార్టీ నేతలు ముందుకు వచ్చారని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ట్రక్కులను ఖమ్మం జిల్లాకు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కోసం వెంకటేశ్వర్లు, ప్రేమేందర్ రెడ్డి, బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

## ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకీ 25వేల రూపాయలు అందజేత. సీఎం సహాయ నిధికి ముస్లిం యూత్ సొసైటీ 25వేల రూపాయలు అందజేత.



యర్రగొండపాలెం అఖండ భూమి. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ముస్తాక్ అహ్మద్ "డాక్టర్ షేక్. ఇస్మాయిల్ 25వేల రూపాయల నగదు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం యూత్ సొసైటీ సభ్యులు సయ్యద్ ముక్తియార్, షేక్ చోటు, షేక్ షరీఫ్, ముస్లిం సోదరులు షేక్ సత్తార్, షేక్ సుభాని, షేక్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో తాటాకు ఇల్లు దగ్ధం సర్వం కోల్పోయిన బాధితురాలు



కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మండలంలో నల్గొండ గ్రామానికి చెందిన జంప పార్వతమ్మ కు చెందిన తాటాకు ఇల్లు శనివారం దగ్ధమైందని స్థానికులు తెలిపారు ఈ అగ్ని ప్రమాదంలో కట్టు బట్టల తప్ప సర్వం కాలి బూడిద అయ్యాయని బాధితురాలు బోరున విలపిస్తుంది. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితురాలుకు అధికారులు స్పందించి న్యాయం చేయాలని అలాగే ఈ విషయాన్ని పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వర రాజు దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం జరిగే విధంగా చూస్తానని చింతపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జైతి రాజులమ్మ ఈ సందర్భంగా తెలిపారు

## ఘనం గా గ్రామాలలో గణనాథుని వేడుకలు.

జి.మాడుగుల సెప్టెంబర్ 07. అఖండ భూమి. మండలంలో ప్రతి గ్రామంలో గణేష్ ఉత్సవాలు సంబరాన్ని తలపించాయి. మహా గణేష్ ని ఉత్సవాలు ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సర్వ విఘ్నాలు తొలగి తమ కార్యాలయం నిర్విఘ్నంగా పూర్తి కావాలని మనసారా భక్తులు గణేష్ కి వేడుకున్నారు. మండల కేంద్రంలో పాత రెవిన్యూ కార్యాలయం కాలనీ లో సుమారు పది అడుగుల వినాయక విగ్రహాన్ని ఆవిష్కరించి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజ నిర్వహించారు. అలాగే జీ మార్కుల ప్రధాన రహదారి వద్ద రామాలయం గుడి సమీపంలో, గాంధీనగర్ లో విగ్రహాలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహాలు సుమారు మూడు నుండి తొమ్మిది రోజులు పూజలు అందుకున్నాయి. జి మాడుగుల పాత రెవిన్యూ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహమే మండలంలో అత్యంత ఎత్తైన విగ్రహంగా గుర్తించారు విగ్రహానికి తొమ్మిది రోజులు ఘనంగా పూజ నిర్వహించి నిమజ్జనం చేయనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గుల్లెలి సాయికుమార్, వంతల పవన్ కుమార్ లు తెలిపారు. ఈ విగ్రహానికి శనివారం పూజించుకున్న వారిలో గ్రామ పెద్దలు రెడ్డి బాబు, లొంజా రామారావు, కళ్యాణం, మురళి, సాగోరి రామకృష్ణ, పంతాల విక్రం,పలు శాఖల ప్రభుత్వ ఉద్యోగులు దర్శించుకున్నారు.



## గాదె మధుసూదన రెడ్డి గణేష్ ఉత్సవాలకు నగదు అందుచేత



పిట్టల వాని పాలెం సెప్టెంబర్ 7 (అఖండ భూమి) : బాపట్ల నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె మధుసూదన రెడ్డి పిట్టలవానిపాలెం మండలం పరిశవారి పాలెం గ్రామంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలకు కొంత నగదును అందజేయగా పిట్టల వాని పాలెం మండలం గాదె యువసేన నాయకులు దేగల రవి రెడ్డి ఆ నగదును గ్రామ యూత్ సభ్యులకు అందజేశారు

## ఆలమూరు మండలంలో ఘనంగా ప్రారంభమైన వినాయక చవితి ఉత్సవాలు.



ఆలమూరు (అఖండ భూమి):వినాయక చవితి సందర్భంగా నిన్న శనివారం ఆలమూరు మండల వ్యాప్తంగా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. భక్తిశ్రద్ధలతో భక్తులు వినాయకుణ్ని పూజించి వ్రతకల్పమాచరించారు. చొప్పెల్ల గ్రామంలోని గవర్నమెంట్ ఆసుపత్రి వెనుక వీధిలో బాల గణపతి కమిటీ వారు 23 సంవత్సరాలుగా గణపతి నవరాత్రుళు ళ్ళ అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం విగ్రహం వైజాగ్ జిల్లా నుండి తీసుకురావడం విశేషమని, ఇది గ్రామంలోనే పెద్ద విగ్రహం అని, ఇక్కడ వినాయకుడు ఎంతో మహిమ గల దేవుడని, ఉత్సవాల సమయంలో ఇక్కడ దేవుడికి సేవ చేసిన వారు ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారని, ఇక్కడి దేవుణ్ని దర్శించుకున్న వారికి మంచి జరుగుతాదన్న గట్టి నమ్మకం ఉన్నదని బాల గణపతి కమిటీ కుర్రాళ్ళు అన్నారు. అలాగే పోలీసు వారి సూచనలు, నిబంధనల ప్రకారమే ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ కుర్రాళ్ళు తెలియజేసారు.

## ఊరు వాడ వినాయక చవితి మహోత్సవాలు వివిధ ఆకృతిలో వినాయకుని విగ్రహాలు

కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) ఊరు వాడ వినాయక చవితి మహోత్సవాలతో పోరెత్తిస్తున్నాయి. మండల కేంద్రమైన కొయ్యూరు రాజేంద్రపాలెం తో పాటు వివిధ గ్రామాల్లో భారీ ఎత్తున విగ్రహాలను ప్రతిష్టించారు. దీంతో అన్ని గ్రామాల్లోనూ విద్యుత్తు అలంకరణ అలంకరించడంతో శోభాయమానంగా పల్లెలు కనువిందు చేస్తున్నాయి. ముఖ్యంగా అనేక గ్రామాల్లో పలువురు భారీ ఎత్తున గణనాథుని విగ్రహాలను సమకూర్చారు ఎం మాకవరం గ్రామంలో ప్రతిష్టించిన ఘననాదిని విగ్రహానికి సర్పంచ్ కూడా ఎంపీటీసీ పొడుగు రత్నం విగ్రహ దాత గలివేరుచిన్నా భారతీ లు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు మరికొన్నిచోట్ల మాత్రం వినాయకుడిని నిమజ్జనం కార్యక్రమాలు కూడా అంగరంగ వైభవంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో నిమజ్జనం చేశారు మరికొన్నిచోట్ల నవరాత్రులు విగ్రహాల నుంచి రోజు ఏదో ఒక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంటుంది ఈ నవరాత్రులు తొమ్మిది రోజులు పల్లె గ్రామాలతోపాటు ప్రతి గ్రామాల్లో కూడా డిజె సౌండ్ తో పోరెత్తిస్తూనే ఉంటాయి




## సర్వేల పేరుతో అధికారులు కాలక్షేపం తప్ప అభివృద్ధి ఏది? అన్నవరం గ్రామస్తులు ఆవేదన!



కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) స్వాతంత్రం సిద్ధించి ఏళ్ళు గడుస్తున్నా అభివృద్ధి జరగలేదు అనడానికి ప్రత్యక్ష సాక్షం మన్య ప్రాంతంలో ఉన్న సమస్యలే అని చెప్పవచ్చు. మండలంలో అతి మారుమూల పంచాయతీ బూదరాళ్ల పరిధిలోగల అన్నవరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిస్థితులు చూస్తే ఎవరికైనా ఇట్టే అర్థమవుతుందని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామంలో ఉన్న పాఠశాలను మరమ్మతులు చేయించాలని వర్షం వస్తే పిల్లలు పాఠశాలలో ఉండే పరిస్థితి కనిపించడం లేదని అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఎటువంటి ప్రయోజనం లేదని వారు అంటున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ప్రకటనలు గుప్పిస్తున్నారు తప్ప అవి ఎక్కడ ఆచరణకు నోచుకోవడం లేదని వారు అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పి వి టి సి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు జీవనశైలి మార్చేందుకు కృషి చేస్తున్నామని దీనిలో భాగంగానే సర్వేలు నిర్వహిస్తున్నామని అధికారులు చెప్తున్నారు కానీ ఆచరణలో మాత్రమే ఎక్కడ కనిపించలేదు అని ఆవేదమే వ్యక్తం చేశారు ఈ సర్వేలో కూడా కాలక్షేపంగా చేస్తున్నది తప్ప చిత్తశుద్ధితో చేసిన సర్వే కాదని వారు విమర్శిస్తున్నారు ఇప్పటికైనా మారుమూల ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలను రహదారులను మరమ్మతులు చేపట్టి పీవీటీజీల జీవనశైలి మాదే విధముగా అధికారులు ప్రజా ప్రతినిధులు కృషి చేస్తారని కోరుతున్నామన్నారు

## వినాయక చవితి ఉత్సవాలకు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు రూ.25 వేలు చందా.



ఆలమూరు (అఖండ భూమి):నిన్న శనివారం ప్రారంభమైన వినాయక చవితి నవరాత్రుళ్ళ ఉత్సవాలకు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు 25 వేల రూపాయల చందా ఇచ్చారు. వినాయక చవితి సందర్భంగా శనివారం మండల కేంద్రం ఆలమూరులోని పసుపులేటి వారి వీధిలో నిలబెట్టిన వినాయక మండపానికి వెళ్ళి గణేష్ మహరాజ్ ని దర్శించుకుని ఉత్సవ కమిటీ వారికి డాక్టర్ చల్లా రూ.10వేలు చందా ఇచ్చారు. అలాగే అదే ఏరియాలో నిలబెట్టిన మరో గణపతి మందిరంలో బాలగణపతి కమిటీ వారికి రూ.5 వేలు చందాను, ఎర్ర కాలనీలో నిలబెట్టిన వినాయక మండపానికి అక్కడ ఉత్సవ కమిటీ వారికి డాక్టర్ చల్లా రూ.10 వేలు చందా ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ ఆ వినాయకుడి ఆశీస్సులతో అందరు బాగుండాలని, అందరికి మంచి జరగాలని, ఉత్సవాలు బాగా జరగాలని కోరుకుంటు అందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా చందా ఇచ్చిన డాక్టర్ చల్లా కు ఉత్సవ కమిటీలు ధన్యవాదములు తెలిపాయి. ఈ కార్యక్రమంలో చల్లా నానాజీ, చల్లా సుధీర్, ఉత్సవ కమిటీ సభ్యులు చిన్నం వాసు, చిన్నం దుర్గ నాని, కొమ్మిశెట్టి పృథ్వీ, కొమ్మిశెట్టి సుధీర్, బాదంపూడి అంజి, బాదంపూడి గణేష్, హరి, శివగణష్, పైవకొండల దుర్గ ప్రసాద్, పైనకొండలు వెంకటేష్, శువ్వలు దొరబాబు, ఆచంట సాయి, చిన్నం సాయి, అనుసూరి నాగరాజు, అనుసూరి సంతోష్, పెద్దిరెడ్డి అనంత భాస్కర్, వీరబాబు, టి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు కాలిపోయిన భాదితులుకు ఆర్థిక సాయం టిడిపి ప్రధాన కార్యదర్శి "తోట దొరబాబు"

నల్గొండ గ్రామానికి చెందిన జంప పార్వతి కి చెందిన తాటాకు ఇల్లు శుక్రవారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయి సర్వస్వం కోల్పోవడంతో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు స్పందించి50 కేజీలు బియ్యం 3000 నగదు ఆర్థిక సహాయం అందించారు. అలాగే జంపా పార్వతి భర్త చనిపోయి తొమ్మిది నెలలు అవుతున్న నేటికీ పెన్షన్ మంజూరు కాలేదని ఈ విషయాన్ని పాడేరు నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి దృష్టికి తీసుకువెళ్లి పెన్షన్ మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమెకు హామీ ఇచ్చారు అదేవిధంగా మొదటి విడతలోనే హౌసింగ్ లో కూడా ఇల్లు మంజూరు అయ్యేలా చూడడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వజ్రపు వెంకటరమణ మాజీ సర్పంచ్ జంపాలోవరాజు సిపిఐ మాజీ సర్పంచ్ మాదాల సత్తిబాబు యూనిట్ ఇన్చార్జ్ లోత సింహాచలం జంపా నూకరాజు జంప లక్ష్మణ్ కొండబాబు వరహాలమ్మ తదితరులు పాల్గొన్నారు



## వినాయక చవితి పండుగ సందర్బంగా ఐ. టీ. వరం మరియు పంచాయితీ ప్రజలు గ్రామస్తులకు శుభాకాంక్షలు.


తొలి పూజ అందుకునే ఆ గణ నాధుడు దయతో అందరికి శుభం కలిగించాలని కోరుకుంటున్నారు వాడ వాడలు చవితి పందిలాతో కళకళలాడాలిసిన సమయంలో వచ్చిన బారివర్షాలకు, ఆకస్మికంగా వరదలకు విజయవాడ ప్రజలను తీవ్ర కష్టాలు పాలుచేసాయి వారి బాధలు తీర్చేందుకు హర్నిశలు ప్రయత్నలు చేస్తన్నారు ప్రజలు సుఖంగా జీవితం పొందేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారు రానున్న రోజులో రాష్ట్ర ప్రజలకు ఎలాంటి విపత్తులు రాకుండ చూడాలని ఆ వక్రతుండ మహా గణపతిని కోరుకుంటున్నాను. ఎవరోదోలన్నీ అధిగామిచ్చి..... రాష్ట్రం పురోగమనం సాధించేలా దీవించాలని కోరుకుంటూ వినాయకచవితి శుభాకాంక్షలు....ఆళ్ల శ్రీకాంత్ రెడ్డి... వైసీపీ. మండలనాయకులు, వైసీపీ క్రిస్టియన్ పాలెం నాయకులు మాఖం ఎలీషా, మందాలాజరు మాజీ యంపిపి, దారివేములప్రకాశం, దూపాటికొండలు

## భక్తిశ్రద్ధలతో మట్టి గణపతి పూజ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం (అఖండ భూమి) 07 షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ తన క్యాంపు కార్యాలయంలో వినాయక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా క్యాంపు కార్యాలయంలో గణనాధుని (మట్టి) విగ్రహాన్ని ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంకల్ల చెన్నయ్య, అగనూరి విశ్వం, తిరుపతి రెడ్డి, బసవప్ప, శ్రీకాంత్ రెడ్డి, వీరేశమప్ప, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కొప్పునూరు ప్రవీణ్, అప్పి, బచ్చుల నరేష్, ఖదీర్, శేఖర్, అశోక్, శ్రీధర్, గణేష్ పట్టణానికి సంబంధించిన ముఖ్య కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..

# రావి నారాయణరెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా వారికీ జోహార్లు కొండు బానేష్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి,




తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) బెల్లంపల్లి సెప్టెంబర్ 07(అఖండ భూమి):తెలంగాణ విముక్తి కోసం సాయుధ పోరాటానికి సారాధ్యం వహించి నిజాం రాచరికాన్ని తుదముట్టించడానికి ఉప్పెనలా పై కె గ సి గుండెను కాగడాగా వెలిగించి రైతాంగ గేరిల్లా సైనికులకు తెలంగాణ వెలుగు దారి చూపించి విజయ డంక మ్రోగించి పల్లె పల్లెలో రైతాంగ పోరాటాన్ని పెను తుపానులా హొరెత్తించిన విప్లవ వీరుడు రావి నారాయణరెడ్డి రావినారాయణరెడ్డి ప్రముఖ స్వాతంత్ర్య ఉద్యమ నాయకుడు నిజాం పాలన వ్యతిరేక వియోచనోద్యమ కారుడు మరియు రాజకీయ నాయకుడు జూన్ 4/1908 న భూస్వామ్య కుటుంబంలో నల్లగొండ జిల్లా భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామంలో జన్మించారు ప్రాథమిక విద్య బొల్లెపల్లి బోనగిరిలో చదివారు ఆ తరువాత హైదరాబాదులోని రెడ్డి హాస్టల్లో ఉండి హై స్కూలు పూర్తిచేశారు చాదర్ ఘాట్ హై స్కూల్ ఎస్ ఎస్ ఎల్ పి నిజాం కళాశాలలో ఇంటర్మీడియట్ అభ్యసించారు విద్యార్థి దశలోనే స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారు కాకినాడ వెళ్లి సత్యాగ్రహం లో పాల్గొన్నారు గాంధీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై స్వగ్రామంలో బొల్లెపల్లి లో ఖాదీ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పారు 1933లో హైదరాబాదులో ఏర్పాటైన హరిజన్ సేవా సంఘానికి కార్యదర్శిగా పనిచేశారు తొలినాళ్ళలో ఆర్య సమాజ్ ప్రభావానికి లోనై ననూ చివరకు సోవియట్ రష్యా పురోభివృద్ధికి ఆకర్షితుడై కమ్యూనిస్టుగా మారినాడు 1934 లో పోచంపల్లిలో సీతాదేవితో వివాహం జరిగింది తెలంగాణ సాయుధ పోరాటంలో ఈమె కూడా పాల్గొన్నది 1941లో చిలకూరులో జరిగిన ఆంధ్ర మహాసభకు 1944 భువనగిరి ఆంధ్ర మహాసభకు 1945లో ఖమ్మంలో జరిగిన సమావేశానికి రావి నారాయణరెడ్డి అధ్యక్షత వాహించారు, భువనగిరి ఆంధ్ర మహాసభలు పతివాద వితవాద వర్గాల అభిప్రాయ భేదాల కారణంగా రెండుగా చీలిపోయింది కమ్యూనిస్టు ఆధీనంలోకి వచ్చిన దానికి రావినారాయణరెడ్డి అధ్యక్షత వహించారు 1946-51 కాలంలో తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారు నిజాం నిరంకుశ పాలనకు భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన ఈ పోరాటంలో 4,వేల గ్రామాలకు చెందిన లక్షలాది ప్రజలు పాల్గొన్నారు ఈ పోరాటం ఫలితంగా 10, లక్షల ఎకరాల భూమి పేద రైతులకు దక్కింది 1952లో తొలి సార్వత్రిక ఎన్నికలలో రావి నారాయణరెడ్డి భువనగిరి నుంచి లోక్ సభ కు పోటీ చేసి దేశంలోనే అధికంగా (నెహ్రూ కంటే) మెజారిటీ సాధించారు 1957-1962లలో భువనగిరి నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు 1957లో శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు రావి నారాయణరెడ్డి 1967లో స్వచ్ఛందంగా రాజకీయాలనుంచి విరమణ పొందారు ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టారు 100కు పైగా పాఠశాలలు వసతి గృహాలు నిర్మించారు భూమిలేని నిరుపేదలకు తన సొంత 200 ఎకరాల భూమిని దానం చేశారు పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు బీబీనగర్ నడికుడి మార్గం కోసం పోరాడారు బొల్లెపల్లి పరిధిలోని నాగిరెడ్డిపల్లి రైల్వే స్టేషన్ కు ఉచితంగా స్థలాన్ని ఇచ్చారు ఈ స్టేషన్ కు రావి నారాయణరెడ్డి రైల్వే స్టేషన్ గా నామకరణం చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అమలు లోకి రాలేదు 1978లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి కళ ప్రపూర్ణ బిరుదును అప్పటి గవర్నర్ శారద ముఖర్జీ చేతుల మీదుగా అందుకున్నారు పార్లమెంటు నూతన భవనానికి ప్రారంభోత్సవానికి రావి నారాయణరెడ్డి ప్రారంభించారు 1991 సెప్టెంబర్ 7న మరణించారు మరనానంతరం 1992లో భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ బిరుదు ప్రకటించింది, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ,నాయకుడు, రావి నారాయణరెడ్డికి మరోసారి విప్లవ జోహార్లు తెలియజేసారు...

# తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ఇకపై ఆన్లైన్ పేమెంట్లు..!



అఖండ భూమి 07, 2024 టీజీఎస్ఆర్టీసీ తెలంగాణ ప్రయాణికులకోసం కీలక ప్రకటన చేసింది. బస్సులలో చిల్లర సమస్యలకు చెక్ పెట్టడానికి టీజీఎస్ఆర్టీసీ డిజిటల్ పేమెంట్స్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. త్వరలోనే పల్లె వెలుగు సహా బస్సులు అన్నింటిలోనూ ఈ విధానాన్ని అమలు చేయబోతుంది. దీనికోసం ప్రత్యేకమైన సాఫ్ట్ వేర్ ను రూపొందించింది. ఆటోమేటిక్ ఫెయిర్ కలెక్షన్ సిస్టమ్ ను అందుబాటులోకి తీసుకురావడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. 13,000 కొత్త మిషన్లకు ఆర్డర్లు ఇచ్చారు. అలాగే బస్సు పాసుల స్థానంలో డిజిటల్ కార్డులను ఇవ్వనున్నారు.

# పండగ పూట ఎమ్మెల్యే నోటా చక్కని మాట







బెల్లంపల్లిసెప్టెంబర్ 07(అఖండ భూమి):పట్టణంలోని 28,32 వార్డుల ప్రజలకు వినాయక చవితి సంధర్భంగా తీపి కబురు చెప్పిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి గత కొంతకాలంగా వర్షాలు పడినవంటే చాలు రాంనగర్ బస్తీలోని ప్రజల ఇండ్లలోకి వరద నీరు చేరి ఇబ్బందులు పడుతున్నారని తెలిసిన కాలనీవాసులు వెంటనే 2 కొట్లా రూపాయల తో బ్రిడ్జి నిర్మాణం, 28వ వార్డులో ఎస్ వి ఎస్ స్కూల్ నుండి ఇందిరమ్మ కాలనీ వరకు 80లక్షల రూపాయల నాల నిర్మాణ పనులు,32 వార్డులో కోటి రూపాయలతో బాబు క్యాంపు నుండి హనుమాన్ బస్తి వరకు నాల నిర్మాణ పనులకు హామీ ఇచ్చి వెంటనే పనులు మొదలు పెట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్, ఆర్డీవో,ప్రజాప్రతినిధులు,కౌన్సిలర్లు,అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యువకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు...

# నర్సీపట్నంలో పౌష్టికాహార వరుసవాలు..



(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం, సెప్టెంబర్-7 ( అఖండ భూమి) : నర్సీపట్నంలో స్థానికంగా అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మాస ఉత్సవాలు నిర్వహణ కార్యక్రమం జరిగిందన్నట్లుగా అంగన్వాడి టీచర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా సూపర్వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ బాలింతలు గర్భిణీలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం తీసుకొనడం వలన ఆరోగ్యం బాగుంటుందన్నట్లుగా కార్యక్రమంలో తెలియపరచడం జరిగింది. దీనివలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అలాగే ఏడాదిలోపు పిల్లలకు పౌష్టికాహారం తాజా ఆకుకూరలు పాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దార మల్లేశ్వరి, రాజులమ్మ, శోభ రాణి, పార్వతి, గౌరీ, రమ, వరలక్ష్మి మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు అని తెలియజేశారు.

# రాంపురంలో వినాయకుడికి పూజలు.




తుగ్గలి సెప్టెంబర్ 7 అఖండ భూమి న్యూస్. తుగ్గలి మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఘనంగా వినాయకుడు పూజలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమంలో గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు టిడిపి యువ నాయకులు అశోకు, మహేష్, మల్లీ, రవి, రాకేష్, శివ తదితరులు పాల్గొని ప్రతి సంవత్సరం గ్రామంలో గణేశుని ఉత్సవాలు ఘనంగా జరుపుతామని తెలిపారు. అంతేకాకుండా మూడు రోజులు పాటు జరిగే ఈ గణేష్ ఉత్సవాలను గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుతూ తదుపరి భోజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మూడవరోజు గణేశుని లడ్డు వేలంపాటలో భక్తాదులు పాల్గొని గణేశుని ఆశీర్వాదం పొందాలని తెలిపారు.

# గణపవరం గురుకుల పాఠశాలలో పాము కలకలం.. చాక చక్యంగా పాములు పట్టుకున్నఫారెస్ట్ సర్ట్ఫ్యాట్ స్నేక్ క్యాచర్ మల్లికార్జున.




త్రిపురాంతకం యర్రగొండపాలెం అఖండ భూమి.ప్రకాశంజిల్లా త్రిపురాంతకం మండలం గణపవరం గురుకుల పాఠశాలలో పాము కలకలం. భయంతో పరుగులు తీసిన విద్యార్థులు స్నేక్ క్యాచర్ మల్లికార్జున పామును పట్టుకొని అడవిలో వదిలిపెట్టారు .

# నర్సీపట్నంలో వెలమ వీధిలో అంగరంగ వైభవంగా వినాయక ఉత్సవ వేడుకలు





(అనకాపల్లి జిల్లా) నర్సీపట్నం, సెప్టెంబర్-7 (అఖండ భూమి): నర్సీపట్నం స్థానికంగా గల వెలమ వీధి నందు అయ్యన్న యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు జరిపినట్లుగా తెలియజేశారు. ఈ సందర్భంగా చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి ద్వితీయ కుమారుడు చింతకాయల రాజేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారయ్యారు అని తెలిపారు. అయితే ఉత్సవ వేడుకలు నిర్వహణలో భాగంగా గురువారం 5000 మందికి పైగా భారీ అన్న సమపారాధన కార్యక్రమం ఉంటుందన్నట్లుగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీకాంత్, రామకృష్ణ, కె సందీప్, పప్పల నాయుడు, మద్దు దొర మరియు భాను యూత్ కమిటీ కుర్రాళ్ళు పాల్గొన్నారు అని తెలియపరచడం జరిగింది.

# ముసలమ్మపాలెం లో శ్రీ సిద్ధి వినాయక మహోత్సవం






అచ్యుతాపురం సెప్టెంబర్ 7 (అఖండ భూమి ) :మండలం ముసలమ్మపాలెం గ్రామంలో ఈరోజు శ్రీ సిద్ధి వినాయక పండగ మహోత్సవం జరిగింది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ ఎత్తులో అన్న సంతర్పణ కార్యక్రమం చిన్న పిల్లలు డాన్స్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేషు నాయుడు బాబు వెంకు నాయుడు అర్జున్ రావు రాంబాబు సన్నిబాబు కొండబాబు అర్జున రవణమ్మ సత్యవతి సత్యవతి భక్తులందరూ పాల్గొని జరిగింది

# భారీ విగ్రహ రూపం ఏర్పాటుతో.. అభిదు సెంటర్లో ఘనంగావినాయక ఉత్సవ వేడుకలు..



(అనకాపల్లి జిల్లా) నర్సీపట్నం, సెప్టెంబర్-7(అఖండ భూమి) : నర్సీపట్నంలో వినాయక చవితి ఉత్సవాల వేడుకలు జరిపించేందుకై ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా నర్సీపట్నం మెయిన్ రోడ్డు అభిదు సెంటర్ నందు 25 అడుగుల వినాయక విగ్రహ రూపం ఏర్పాటును అయ్యరక వీధి నూకాంబిక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుగా జరిపారు. ఈ సందర్భంగా ఉత్సవాలు వేడుకల్లో జరుపు కార్యక్రమం వివరాలను తెలియపరచడం జరిగింది. వీటిలో భాగంగా 11 తేదీన హోమం, 18 న దీపారాధన, 21 న 20,000 మందికి పైగా అన్న సంతర్పణ కార్యక్రమం జరుగుతుందన్నట్లుగా తెలియపరచడం జరిగింది. 23 న స్వామివారి ఊరేగింపు కార్యక్రమం గా ఉంటుందన్నారు. అలాగే ఊరేగింపు రోజున లడ్డు వేలంపాట నిర్వహణగా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలతో పాటు భారీ మందుసామాగ్రి, శక్తి వేషాలు, తీన్మార్ డాన్స్ ప్రోగ్రాంలు వంటివి నిర్వహణ గా ఉన్నాయని కమిటీ ఆధ్వర్యం వారు తెలియపరచడం జరిగింది.

# ఘనంగా వినాయక ఉత్సవ వేడుకలు ప్రారంభం



(అనకాపల్లి జిల్లా) నర్సీపట్నం, సెప్టెంబర్-7 (అఖండ భూమి): నర్సీపట్నంలో స్థానికంగా గల మూడో వార్డు అంబేద్కర్ యువజన సేవా సంఘం వారు వినాయక ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు సిద్ధం చేశామన్నట్లుగా తెలియపరిచారు. అయితే ఈ ఉత్సవ వేడుకలను పాత కొత్త ఎస్సీ కాలనీ హరిజన వీధి నందు వినాయక వేడుకలను నిర్వహిస్తున్నామన్నట్లుగా తెలిపారు. అయితే ఈ ఉత్సవ కార్యక్రమాలన్నీ అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో జరుపుతున్నామన్నట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్న సంతర్పణ, డాన్స్ ప్రోగ్రాములు వంటివి కార్యక్రమం నిర్వహణ ఉన్నాయన్నారు. అలాగే ఈ సందర్భంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నట్లుగా తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సేవా సంఘం నాయకులు పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు అని తెలియపరిచారు.

# మూడు జోన్లుగా హైడ్రా! మూడు జోన్లుగా హైడ్రా!



హైడ్రాని మరింత బలోపేతం చేసేందుకు రంగం సిద్ధమైంది. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధి వరకు ఉన్న హైడ్రాను హెచ్ఎండీఏ వరకు విస్తరించనుంది. మొత్తంగా వ్యవస్థను మూడు జోన్లుగా విభజించి, వాటి బాధ్యతలను ఎస్పీ స్థాయి అధికారులకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్ పోలీసు కమిషనరేట్‌ను సెంట్రల్ జోన్‌గా, సైబరాబాద్‌ను నార్త్ జోన్‌గా, రాచకొండను సౌత్ జోన్‌గా విభజించనుంది. హైడ్రాకు చట్టబద్ధత కల్పించేందుకు న్యాయశాఖ అధ్యయనం చేస్తోంది.